GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శుక్రవారం- ఏప్రిల్, 25-2025 పేజీలు : 3



## ఉగ్రవాద బాధితులకు అండగా ఉంటాం

**-ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 24, హైదరాబాద్ బ్యూరో:**
జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది పర్యాటకులు అసువులు బాశారు. ఈ దాడిని ప్రపంచ వ్యాప్తంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగ్రదాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడుల్లో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తం చేశారు. బాధితులకు అండగా ఉంటామని చెప్పారు. జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ సచివాలయంలో నేడు జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎంపీలు, రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఇదిఇలాఉంటే ఉగ్రదాడికి నిరసనగా ఇవాళ(గురువారం) సాయంత్రం సీఎం రేవంత్‌రెడ్డి క్యాండిల్ ర్యాలీ చేపట్టనున్నారు. హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో గల పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ తీయనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొననున్నారు.

# భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తత

## యుద్ధం జరిగితే నెగ్గేదెవరు

### గగనతలంలో భారతదేశ ఆధిపత్యం




**టి మీడియా, ఏప్రిల్ 24, ప్రత్యేక ప్రతినిధి:**
మంగళవారం (ఏప్రిల్ 22) జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం %-% పాకిస్తాన్ మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. ఉగ్రవాద దాడి జరిగిన వెంటనే భారతదేశం అనేక సంచలన నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ముఖ్యమైనది 1960 నాటి సింధు జల ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో పాటు, భారతదేశంలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో ఉన్న అధికారులు 48 గంటల్లోపు తమ దేశానికి తిరిగి రావాలని సూచనలు జారీ చేసింది. అయితే, వీటన్నిటి మధ్య, భారతదేశం పాకిస్తాన్‌పై సైనిక చర్య జరగవచ్చని ఊహాగానాలు ఊపందుకున్నాయి. మీడియా కథనాల ప్రకారం, భారతదేశం ఏదైనా చర్య పూనుకుంటే తాము దానికి సిద్ధంగా ఉంటామని పాకిస్తాన్ తెలిపింది. అటువంటి పరిస్థితిలో, యుద్ధం లేదా దాడి జరిగినప్పుడు ఏ దేశం ఎక్కువ శక్తివంతమైనదో తెలుసుకోవడం చాలా ముఖ్యం.

ఈ విషయంలో, గ్లోబల్ ఫైర్ పవర్ 2025 నివేదిక ప్రకారం, 145 దేశాల సైనిక శక్తి జాబితాలో భారతదేశం నాల్గవ స్థానంలో ఉండగా, పాకిస్తాన్ 12వ స్థానంలో ఉంది. దీని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. భారత సైన్యంలో 14.44 లక్షల మంది క్రియాశీల సైనికులు ఉండగా, 11.55 లక్షల మంది రిజర్వ్ దళాలు, 25.27 లక్షల మంది పారామిలిటరీ దళాలు ఉన్నాయి. సైన్యం మందుగుండు సామగ్రిలో ఆధునిక, స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అద్భుతమైన మిశ్రమం ఉంది. భారతదేశంలో మొత్తం 4,201 ట్యాంకులు ఉన్నాయి. ఇందులో అర్జున్ ట్యాంక్, టి-90 భీష్మ వంటి ప్రమాదకరమైన ట్యాంకులు పాకిస్తాన్‌పై భారతదేశాన్ని అజేయంగా మార్చే శక్తిని కలిగి ఉన్నాయి. అర్జున్ ట్యాంక్‌ను భారతదేశంలో అభివృద్ధి చేశారు. అయితే %ు%-90 భీష్మ రష్యాకు చెందినది. దీనిని తరువాత భారతదేశం అప్‌గ్రేడ్ చేశారు. భారత సైన్యం వద్ద పినాకా రాకెట్ వ్యవస్థ, బ్రహ్మోస్ క్షిపణులు, బోఫోర్స్, హోవిట్జర్ తుపాకులు ఉన్నాయి. ఈ ఆయుధాలు శత్రువును సులభంగా ఓడించగలవు. పాకిస్తాన్ సైన్యం గురించి మాట్లాడుకుంటే, దాని దగ్గర 6.54 లక్షల మంది క్రియాశీల సైనికులు, దాదాపు 3,742 ట్యాంకులు, 50,523 సాయుధ వాహనాలు, 752 స్వయం చోదక ఫిరంగి యూనిట్లు ఉన్నాయి. ఇది కాకుండా 692 రాకెట్ లాంచర్లు కూడా ఉన్నాయి. పాకిస్తాన్ దగ్గర 2,627 ట్యాంకులు ఉన్నాయి. ఇది భారతదేశం సంఖ్యలో సగం.

**గగనతలంలో భారతదేశ ఆధిపత్యం**



భారత వైమానిక దళం మొత్తం 2,229 విమానాలను కలిగి ఉంది. వీటిలో 600 యుద్ధ విమానాలు, 831 సహాయక విమానాలు, 899 హెలికాప్టర్లు, 50ం %ఖూాం%లు ఉన్నాయి. దీనితో పాటు, భారతదేశం అత్యంత ఆధునిక యుద్ధ విమానాలను కలిగి ఉంది. ఇందులో రాఫెల్ ఫైటర్ జెట్, సుఖోయ్ సు-30ఎంకేఐ, మిరాజ్-2000, మిగ్-29 ఫైటర్ జెట్ ఉన్నాయి. అలాగే, భారత వైమానిక దళం బ్రహ్మోస్, అస్త్ర, రుద్రం, ఆకాశ్ వంటి క్షిపణి వ్యవస్థలను కలిగి ఉంది.
పాకిస్తాన్ వద్ద 1,399 విమానాలు ఉన్నాయి, వాటిలో 328 ఫైటర్ జెట్‌లు, 64 రవాణా విమానాలు, 565 శిక్షణ విమానాలు, 373 హెలికాప్టర్లు ఉన్నాయి. దీనికి 57 దాడి హెలికాప్టర్లు, 4 వైమానిక ట్యాంకర్లు ఉన్నాయి. ఇక్కడ కూడా, భారత వైమానిక దళం సంఖ్యలోనే కాకుండా పోరాట సామర్థ్యం, పరిధిలో కూడా చాలా ముందుంది.

**భారతదేశ సముద్ర సరిహద్దుల్లో భద్రత**
భారత నౌకాదళం వేగంగా విస్తరిస్తోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కలుపుకుంటోంది. భారతదేశం వద్ద 150 యుద్ధనౌకలు ఉన్నాయి. ఇందులో ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్య వంటి విమాన వాహక నౌకలు, ధనుష్, కె-15 వంటి క్షిపణులను ఉపయోగించగల అణు జలాంతర్గాములు కూడా ఉన్నాయి. భారత నావికాదళంలో మొత్తం 1,42,252 మంది క్రియాశీల సైనికులు ఉన్నారు. పాకిస్తాన్ నావికాదళంలో 114 నౌకలు, 8 జలాంతర్గాములు, 9 ఫ్రిగేట్ యుద్ధనౌకలు ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో పాకిస్తాన్ తన నావికా శక్తిని పెంచుకున్నప్పటికీ, భారత నావికాదళం పరిధి, నెట్‌వర్కింగ్, అణ్వాయుధ సామర్థ్యంలో చాలా ముందుంది.
సైనిక సామర్థ్యం, ??సాంకేతిక ఆధిపత్యం, వ్యూహాత్మక సంసిద్ధత

మిగతా 3లో



## ప్రాణాలతో కల్లు వ్యాపారుల చెలగాటం

**-ఆడిందే ఆట పాటిందే పాట - ప్రమాదంలో పేదలజీవితాలు**

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
కూలి పని చేస్తే కష్ట జీవులతో కల్తీ కల్లు వ్యాపారుల చెలగాటం ఆడుతున్నారు. వనపర్తి జిల్లాలో కల్లు వ్యాపారులు ఆడిందే ఆట పాటిందే పాట అనే విధంగా తయారు అయింది. మామూళ్ల మత్తులో పరిశీలించని ఎక్సైజ్ శాఖ అధికారులు. ప్రమాదంలో పేదల ప్రాణాలు కోల్పోయి అనాథలవుతున్న భార్య పిల్లలు. కల్లు తయారీకి విచ్చలవిడిగా మత్తుపదార్థాల వినియోగిస్తున్నారు. కల్లు దుకాణంలో అమ్మే కల్లు తక్కువ, మందు ఎక్కువ వేసి ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. నిబంధనలను సైతం తుంగలో తొక్కి కల్లు విక్రయిస్తున్నారు. మత్తుకు బానిసైన రైతులు, కార్మికులు, కర్షకులు యువకులు ఉదయం నుంచి రాత్రి వరకు దుకాణంలోనే ఉంటూ ఇల్లును గుల్ల చేసుకుంటున్నారని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మహిళలు వాపోతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎక్సైజ్ అధికారులు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కల్లు తయారీలో చెట్టు కల్లు తక్కువ దానిలో మత్తు మందును అధికంగా కలుపుతున్నారు. మత్తు మందు కల్లుకు బానిస అవుతున్న కల్లు ప్రియులు తమ కుటుంబాలను పట్టించుకోకుండా వనపర్తి జిల్లా కేంద్రంలోని మారెమ్మ కుంట, కమల్ నగర్, నాగవరం, కొత్త బస్టాండ్ జమ్మి చెట్టు వంటి ప్రధాన కల్లు దుకాణాల వద్దే రాత్రి, పగలు అనే తేడా లేకుండా అక్కడే గడుపుతున్నారు. కల్తీ కల్లు తాగడం వల్ల కడుపునొప్పి, వికారం, వాంతులు, తలనొప్పి, కంటి చూపు , మెదడు సంబంధిత సమస్యలు, మరణం కూడా సంభవించవచ్చు. విషపదార్థాలు శరీరంలోకి వెళ్లి, జీర్ణవ్యవస్థ, మతిమరుపు, ఇతర అవయవాలకు నష్టం కలిగిస్తాయి. ఖర్చు పెట్టలేని పేదలే కల్లు తాగుతూ ఉంటారు. అలాంటివారు కల్తీ కల్లు తాగి చిత్రవిచిత్రమైన లక్షణాలతో ఆస్పత్రుల పాలవుతున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. రోజు తాగిన సీసాలను శుభ్రం చేయకుండా అలాగే మళ్ళీ కల్లును నింపడం వలన ఈగలు,దోమలు వాలి రోగాలు వస్తున్నాయి. ఎప్పటి కప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన అబ్కారీ శాఖలో కొందరు అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని నోరు మెదపడం లేదనే ఆరోపణలున్నాయి. కొంత మంది వ్యాపారులు రసాయనాలతో కల్లు తయారు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, ఆల్ఫాజోలమ్, వైట్ పేస్ట్ చక్కెర వంటి ప్రమాదకరమైన రసాయణాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఈ కల్తీ కల్లు తాగి వనపర్తి జిల్లా కేంద్రంలో చెరువులో, మురికి కాలువల్లో పడి చనిపోయారు.

**దురుసుగా ప్రవర్తిస్తున్న నిర్వాహకులు**
నిర్వాహకులు ని ఇష్టం వచ్చినట్టు తిడుతున్నారు. మారెమ్మ కుంట దగ్గర ఉన్న దుకాణం నిర్వాహకులు భార్య భర్తలు ఇద్దరు దుకాణానికి వచ్చే వారిపట్ల దురుసుగా ప్రవర్తిస్తూ సీసా 20 నుంచి 25 వరకు విక్రయిస్తున్నారు. ఎవరు లేని సమయంలో సీసాలో నీళ్లు కూడా కలుపుతున్నారని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. ఎదిరిస్తే తురుసుగా ప్రవర్తించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయ కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, వృద్ధులు, మహిళలతో సహా కల్తీ కల్లుకు బానిస అవుతున్నారు. ఏళ్ల తరబడి కల్తీ కల్లు సేవిస్తుండటంతో ప్రధానం మెదడు, నాడీ వ్యవస్థ, లివర్ భాగాలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. చివరికి నోటి నుంచి మాటరాని పరిస్థితికి చేరుకుంటున్నారు. క్షణికావేశంలో తమ వారినే అంతమొందించేందుకు సిద్ధమవుతున్న ఘటనలు పెరుగుతున్నాయి. . ఇప్పటి కైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ అంశంపై కలగజేసుకుని క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకుని ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మోదీ సభకు భారీ ఏర్పాట్లు

## 3 వేదికలు - 8 మార్గాలు

### మే 2వ తేదీన అమరావతి పర్యటన

**టి మీడియా, ఏప్రిల్ 24, అమరావతి:** ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్ మే 2వ తేదీన ఖరారైంది. ఈ క్రమంలో పర్యటన ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. 15 నిమిషాల పటు రోడ్డుషో, గంట పాటు సాగే ఈ పర్యటనకు అమరావతి చరిత్ర తెలిపే పెవిలియన్ ప్రత్యేక ఆకర్షణ కానుంది. ప్రధాని సభకు చేరుకునేందుకు దాదాపు 8 మార్గాలను గుర్తించారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు విలువ చేసే ప్రాజెక్టు పనులకు మోడీ శంకుస్థాపన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా రాజధాని పనుల పునర్నిర్మాణ పనులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. ఈ క్రమంలో అమరావతి పర్యటనకు ప్రధానిని ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు శుక్రవారం



దిల్లీ వెళ్లనున్నారు.

**పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన**

మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి ప్రధాని చేరుకుని హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కి వస్తారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర 15 నిమిషాలపాటు రోడ్డు షోలో పాల్గొంటారు. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. సభ అనంతరం అక్కడి నుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని 5.20కి గన్నవరం నుంచి దిల్లీకి వెళతారు.

**3 వేదికలు సిద్ధం**
ప్రధాని సభ కోసం 3 వేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదికపై మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేశారు. దానిపై 100

మిగతా 3లో



## విద్యుత్ కనెక్షన్ కోసం లంచం

**-రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ**


**టి మీడియా, ఏప్రిల్ 24, ఖిల్లా ఘనపూర్:**
ఉమ్మడిమహబూబ్ నగర్ జిల్లాలో అధికారుల లంచాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ఏసీబీ అధికారులు తరచూ దాడులు చేసి లంచగొండులను పట్టుకుంటున్నా మిగిలిన అధికారుల్లో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. వనపర్తి జిల్లాలో అయితే విద్యుత్ శాఖ అధికారుల లంచాలు మరింత ఆందోళన గురిచేస్తున్నాయి. ఏడాది గడవకముందే అదే విద్యుత్ ఆఫీస్ లో మరో అవినీతి అధికారి పట్టుబడటం కలకలం రేపుతోంది. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం ఎలక్ట్రికల్ ఏఈ కొండన్న రూ.10 వేలు లంచం తీసుకొని ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డాడు.నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన వ్యాపారి వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండలం మల్కాపూర్ గ్రామ శివారులో తిరుమల ఆగ్రో ఇండస్ట్రీస్ పేరుతో రైస్ మిల్ నిర్మాణం చేపట్టారు. రైస్ మిల్‌కు విద్యుత్ సరఫరా కోసం డీడీ చెల్లించారు. విద్యుత్ శాఖ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను మహబూబ్ నగర్ కు చెందిన కాంట్రాక్టర్ సలీం అనే వ్యక్తికి అప్పగించారు. దీంతో సలీం 160 %ఖఎ% పనులను పూర్తి చేశాడు. విద్యుత్ కనెక్షన్ అప్రూవల్ ఇవ్వాల్సిందిగా ఏఈ కొండన్నను కోరగా.. ఇందుకోసం తనకు కొంత నగదును ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఐదు నెలల క్రితం రూ.30 వేల రూపాయలు కొండన్నకు ఇచ్చాడు సలీం. అయితే మరో రూ.20 వేలు కావాలని ఏఈ కొండన్న కాంట్రాక్టర్ సలీంను డిమాండ్ చేశాడు. విసుగు చెందిన కాంట్రాక్టర్ మహబూబ్ నగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.

మిగతా 3లో

## తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగ

### 19 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్.

**టీ మీడియా, ఏప్రిల్ 24 ,ప్రత్యేక ప్రతినిధి:**
మే ఎండలు ఏప్రిల్‌లోనే కాస్తున్నాయి. సూర్యుడు సుర్రుమనిపిస్తున్నాడు. నిన్నమొన్నటివరకు అకాల వర్షాలతో కాస్త బ్రేక్ ఇచ్చినా.. మళ్లీ నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 9, 10 గంటలకే ఎండలు ప్రతాపం చూపుతుండగా.. మధ్యాహ్నం వేళల్లో నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఫలితంగా.. తెలంగాణలోని పలు జిల్లాల్లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతోపాటు.. నేటి నుంచి నాలుగు రోజులపాటు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ క్రమంలోనే.. తెలంగాణలోని 11 జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఈ జాబితాలో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమరం భీమ్, ములుగు, నిజామాబాద్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు ఉన్నాయి. ముఖ్యంగా.. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. 19 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించింది. అయితే.. మండే ఎండలతోపాటు తెలంగాణ వ్యాప్తంగా పలు చోట్ల ఇవాళ, రేపు వేడి గాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక.. నిన్న




ఆదిలాబాద్‌లో 44.3 డిగ్రీలు, నిజామాబాద్-44, మెదక్ 42.8, రామగుండం 42.3, మహబూబ్‌నగర్ 41.2, ఖమ్మం 41, హనుమకొండ 40.5 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మొత్తం 33 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగానే టెంపరేచర్స్ రికార్డ్ అయ్యాయి.

**ఏపీలో రోజు రోజుకీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**
ఏపీలోనూ ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. నంద్యాల జిల్లా గోనవరంలో రికార్డ్ స్థాయిలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది. ఈ సీజన్‌లో ఇదే హై టెంపరేచర్ అని వాతావరణ శాఖ తెలిపింది. అటు.. ప్రకాశం జిల్లా గొల్లవిడిపిలో 43.8 డిగ్రీలు, వైయస్సార్ కడప జిల్లా మద్దూరులో 43.6డిగ్రీలు, కర్నూలు జిల్లా తోవిలో 42.9 డిగ్రీలు, పల్నాడు జిల్లా నర్మలపాడులో42.8 డిగ్రీలు, నెల్లూరు జిల్లా ఉదయగిరిలో 42.5 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యాయి. ఏపీ వ్యాప్తంగా 135 ప్రాంతాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. మొత్తంగా.. ఏపీ, తెలంగాణలో భానుడు ఓ రేంజ్‌లో ప్రతాపం చూపుతున్నాడు. రోజురోజుకూ పెరుగుతున్న ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## ప్రధాని మోదీ హెచ్చరిక

3లో

## పహల్గామ్ ఉగ్రదాడి ఎఫెక్ట్

**-తిరుమలలో భద్రత పెంపు**

**టి మీడియా, ఏప్రిల్ 24, తిరుమల:**
జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అనేక మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఇద్దరు విదేశీయులు సహా మొత్తం 28 మంది వరకు మరణించగా.. ఎంతో మంది జీవితాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ఈ ఉగ్రదాడి ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ నేపథ్యంలో భారత్‌లోని పలు రాష్ట్రాల ప్రభుత్వాలు తమ రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల వద్ద భద్రతను పెంచాయి. ఇందులో భాగంగా ఏపీలోని తిరుమల తిరుపతి దేవస్థానం అలర్ట్ అయ్యింది. ఉగ్రవాదుల ముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని టీటీడీ యంత్రాంగం భద్రతను పెంచింది. అలిపిరి నుంచి ఆలయం వరకు భద్రతను కట్టుదిట్టం చేసింది. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్ రోడ్డులోనూ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసింది. పలుచోట్ల ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర ప్రైవేటు వాహనాలను తనిఖీ చేస్తోంది. ప్రయాణికుల లగేజీతో పాటు ప్రతి బ్యాగ్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు సెక్యూరిటీ సిబ్బంది. ఈ సందర్భంగా టిటిడి సీవీఎస్ఓ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ తిరుమలలోని అన్ని ప్రాంతాల్లో అదునాతన టెక్నాలజీతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టామన్నారు.
మరోవైపు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆక్టోపస్ బలగాలు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఉగ్రవాదులు చొరబడితే వారి నుంచి భక్తులను ఎలా కాపాడాలని మాక్ డ్రిల్ చేశారు. మాక్ డ్రిల్‌లో పోలీసు, విజిలెన్స్, ఆక్టోపస్ బలగాలు పాల్గొన్నాయి



## ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ

**-సిఐటియు ఆధ్వర్యంలో మృతులకు నివాళి**



**టీ మీడియా, ఏప్రిల్ 24 , రైల్వే కోడూరు:**
జమ్మూ కాశ్మీర్లో పహల్గాకు సమీపంలో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిలో దాదాపు 28 మంది పైగా మృతి చెందిన వారికి అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో గురువారం సాయంత్రం టోల్గేట్ గాంధీ విగ్రహం వద్ద, సిఐటియు ఆధ్వర్యంలో, కొవ్వొత్తులతో, అశ్రునివాళి అర్పించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాశ్మీర్లో స్వయంప్రతిపతి 370 ఆర్టికల్ రద్దు చేసిన తర్వాత శాంతిభద్రతలు గొప్పగా ఉన్నాయని, ఉగ్రవాదం నరికట్టామని, గొప్పల చెప్పుకున్న కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, 28మంది, అమాయక టూరిస్టు చనిపోవడం బాధాకరమని, కేంద్రంలోని ప్రభుత్వం హెూమ్ మినిస్టర్ అమిత్ షా బాధ్యత వహించాలని చెప్పారు. పాకిస్తాన్ నుంచి, ఉగ్రవాదులు కాశ్మీర్ లోకి ఆయుధాలు వస్తూ ఉంటే, ఎందుకు అరికట్టలేకపోయారన్నారు. సీసీ కెమెరాలు ఏమైనా అన్నారు. దేశాన్ని రక్షించడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు లెక్కన సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కార్యదర్శి, పి జాన్ ప్రసాద్. ఉపాధ్యక్షులు, లింగాల యానాదయ్య, సహాయ కార్యదర్శి, కనపర్తి కిరణ్ కుమార్. కోశాధికారి, కర్రతోటి హరి నారాయణ, సిఐటియు ఓబులవారిపల్లి మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య, బికేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, పందు గోలమని ,విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక నాయకులు, సి వేణు, అంకయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బండారు రాజశేఖర్, ఆటో యూనియన్ నాయకులు, సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం మండల్ నాయకులు, బొజ్జ శివయ్య, చలపతి, గిరిజన సంఘ నాయకులు, గోపి,నవీన్, రాజేష్, వెంకటస్వామి, కేశవులు. తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసుల దాడులు




**టీ మీడియా ఏప్రిల్ 24 మక్తల్**
:నారాయణపేట జిల్లా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంతన్ గోడు , కాట్రేవుపల్లి గ్రామ శివారులలో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా సమాచారంతో మక్తల్ సీఐ రామ్లాల్ ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట శిబిరంపై ఆకస్మికంగా దాడులు నిర్వహించి 12 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 31,900/- రూపాయలను, 12 సెల్ ఫోన్లను, మూడు బైక్లను, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి 12 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ సీఐ రామ్ లాల్ తెలిపారు.



## ఆర్మీ యూనిఫామ్స్ అమ్మడం, ధరించడం నేరం

### -కేంద్రం నిబంధనలు

**టి మీడియా, ఏప్రిల్ 24, ఢిల్లీ :**
జమ్ముకశ్మీర్?లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది పర్యటకులు మరణించిన విషయం తెలిసిందే. బైసరన్ ప్రాంతంలో టూరిస్టులు ప్రకృతిని ఆస్వాదిస్తుండగా, ఒక్కసారిగా ఉగ్రవాదులు చుట్టుముట్టారు. వారిలో ఎక్కువ మంది ఆర్మీ దుస్తుల్లో, కొందరు పోలీస్ యూనిఫామ్స్?లో రావడం వల్ల పర్యటకులు అసలు ఉద్దేశాన్ని గుర్తించలేకపోయారు. దీంతో జరగకూడనది జరిగిపోయింది.ఆ ఘటన తర్వాత ఇప్పుడు అందరికీ ప్రశ్న ఎదురవుతోంది. అసలు ఆర్మీ యూనిఫామ్స్ బయట బహిరంగంగా మార్కెట్?లో దొరుకుతాయా? సాధారణ పౌరులు వాటిని ధరించవచ్చా? దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులు ఎక్కడ సంపాదించారు? అలా పలు ప్రశ్నలు పహల్గాం దాడి తర్వాత అందరిలో మెదలుతున్నాయి. ఈ క్రమంలో ఉత్తర్?ప్రదేశ్?లోని కంటోన్మెంట్ ప్రాంతంలో కీలక విషయాలను వ్యాపారాలు వెల్లడించారు. ఆ వివరాలు మీకోసం.

**నిబంధనలు ఇవే**
భారత ప్రభుత్వం సైన్యం యూనిఫామ్ డిజైన్ను ఇటీవల పూర్తిగా మార్చేసింది. యూనిఫామ్ కోసం అవసరమైన బట్టలు కేవలం ఆర్మీ అధికారిక స్టోర్లలో లభ్యమయ్యేలా నిబంధనలు అమలు చేస్తోంది. యూనిఫామ్ ధరించి బయట తిరిగితే, వారిపై కఠిన శిక్షలు ఉంటాయి. ఉత్తర్?ప్రదేశ్?లోని కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న దుకాణదారుల ప్రకారం, గతంలో ఆర్మీ యూనిఫాం బట్టలు వివిధ షాపుల్లో దొరికేవి. అక్కడే యూనిఫామ్ కుట్టించుకునే అవకాశమూ ఉండేది. కానీ మోదీ ప్రభుత్వం వచ్చాక ఆ విధానాన్ని పూర్తిగా మార్చింది. ఆర్మీకి చెందిన బట్టలు మార్కెట్లో విక్రయించరాదు. ప్రస్తుతం మార్కెట్లో కనిపిస్తున్నవి కేవలం సామాన్య బట్టలే.వినోద్ కుమార్ అనే వ్యాపారి వెల్లడించిన ప్రకారం, కొంతకాలం క్రితం మోదీ సర్కార్ కొత్త డిజైన్ను ప్రవేశపెట్టింది. ఆ డిజైన్ మార్కెట్లో విక్రయించరాదు. ఆ యూనిఫామ్స్ కేవలం ఆర్మీ కాంటీన్ల ద్వారానే అందుతుంది. యూనిఫామ్ పొందాలంటే ఆర్మీ ఐడీ కార్డ్ తప్పనిసరిగా చూపించాలి. ఒక సాధారణ పౌరుడు సైన్యం యూనిఫామ్?లో కనిపిస్తే అది నేరం. 500 రూపాయల జరిమానా? లేదా? గరిష్టంగా మూడు నెలల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. కేంద్ర హెూంశాఖ అన్ని రాష్ట్రాలకు ఆ విషయంలో సూచనలు కూడా ఇచ్చింది.

**ఉగ్రవాదులకు ఎలా దొరికాయి?**
"ఉగ్రవాదులకు పెద్ద నెట్?వర్క్ ఉండడం సాధారణ విషయమే. వారు దుస్తులను ఎక్కడైనా తయారు చేసుకోవచ్చు. పాకిస్థాన్?లో అయినా రెడీ చేసుకోవచ్చు. భారత్?లో అయినా ఆ ప్రక్రియ రహస్యంగా జరగవచ్చు. దేశంలో నకిలీ కరెన్సీ నోట్లను తయారు చేయగలిగినప్పుడు, సైనిక దుస్తులను తయారు చేసే అవకాశం కూడా ఉంది" అని వినోద్ కుమార్ తెలిపారు.

## ఉగ్రదాడికి నిరసనగా దేశవ్యాప్తంగా కొవ్వుత్తుల ర్యాలీ

### సిడబ్ల్యు సిసంతాప తీర్మానం

**టి మీడియా, ఏప్రిల్ 24, ఢిల్లీ : జమ్ము కశ్మీర్?** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇందులో పాకిస్థాన్? ప్రధాన సూత్రధారని దుయ్యబట్టింది. ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించిన కాంగ్రెస్?, ఉగ్రదాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఐక్యంగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో విభజనను ప్రోత్సహించేలా బీజేపీ వ్యవహరిస్తుందని విమర్శించింది.జమ్ము కశ్మీర్? ఉగ్రదాడి నేపథ్యంలో కాంగ్రెస్ అత్యున్నత విధాయక మండలి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమైంది. ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించింది. ఇందులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పాల్గొన్నారు. ఈ మేరకు సీడబ్ల్యూసీ వివరాలను ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్? వివరించారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏప్రిల్? 25న దేశవ్యాప్తంగా కొవ్వుత్తులతో ర్యాలీ చేపట్టనున్నట్లు వెల్లడించారు. త్వరలో ప్రారంభమయ్యే అమర్?నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని సూచించారు.కాంగ్రెస్? డిమాండ్?ను అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ అంశం తీవ్రత దృష్ట్యా దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరు కావాలని ఆశిస్తున్నాం. ఇది నేరుగా మన ఐక్యత, భద్రతపై దాడిగా భావించాలి. ఈ క్రమంలోనే దాడిపై అన్ని కోణాలపైనా సీడబ్ల్యూసీ సమావేశంలో చర్చించాం."




# 1000 మంది మావోయిస్టులు

## 20వేల బలగాలతో ఆపరేషన్

**- ముగ్గురు మావోయిస్టులు మృతి**

**టి మీడియా, ఏప్రిల్ 24 , హైదరాబాద్ బ్యూరో :**
ఛత్తీస్గఢ్- తెలంగాణ సరిహద్దుల్లో అతిపెద్ద యాంటీ-నక్సల్ ఆపరేషన్ చేపట్టాయి భద్రతా బలగాలు. బీజాపుర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ ఆపరేషన్? దాదాపు నాలుగు రోజుల పాటు కొనసాగనుందని అధికారులు చెబుతున్నారు. ఇందులో ఇప్పటికే ముగ్గురు నక్సలైట్లు మరణించినట్లు వెల్లడించారు. అంతకుముందు ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.బీజాపుర్ జిల్లా ఊసూరు పోలీస్స్టేషన్ పరిధిలోని కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారం రావడంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు. కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు తెలుస్తోంది. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు సమాచారం. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం అందడంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. ఫలితంగా భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. అటు కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు.అయితే, గాలింపు చర్యల్లో డీఆర్జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులతో పాటు తెలంగాణ, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు. మందుపాతరలు అమర్చామని, ప్రజలెవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా చేపట్టాయి భద్రతా బలగాలు. బుధవారం





నాటికి 3 వేల మంది బలగాలతో కూంబింగ్ చేపట్టగా, గురువారం ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. ఫలితంగా సుమారు 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. కానీ, భద్రతా బలగాల సంఖ్య 20వేల వరకు ఉంటుందని పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. బస్తర్, అబూజ్బడ్ దండకారణ్యంపై అగ్ర నేత హిడ్మాకు పూర్తి అవగాహన ఉంది. అతడి టార్గెట్గానే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు తెలుస్తోంది. హిడ్మాతో పాటు మావోయిస్టు బెటాలియన్ చీఫ్ దేవాను లక్ష్యంగా చేసుకున్నట్లు సమాచారం.

# అక్రమంగా బర్త్ సర్టిఫికెట్లు

**ఇస్తున్న ఆరుగురి ముఠా అరెస్టు**



**టి మీడియా, ఏప్రిల్ 24 , హైదరాబాద్ బ్యూరో**
: దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న బంగ్లాదేశీయులకు జనన ధ్రువీకరణ పత్రాల మంజూరు కేసులో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఢాకా నుంచి అక్రమంగా కోల్కతా చేరి, అక్కడి నుంచి హైదరాబాద్లో స్థిరపడ్డ మహ్మద్ హసిబుల్ కేసులో తీగ లాగితే డొంక కదిలింది. నిందితుల్లో నార్సింగి మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సుధీర్ కుమార్, ఏజెంట్లు మహ్మదులీజ్, టి.సాయికిరణ్, రజనీకాంత్, బంగ్లా దేశస్థులు మహ్మద్ హసిబుల్, రోహన్ ఉన్నారు. నిందితుల నుంచి 7 సెల్ఫోన్లు, ల్యాప్టాప్, నకిలీ ఆధార్, ఓటర్ గుర్తింపు, బర్త్ సర్టిఫికెట్లు, బంగ్లా పాస్పోర్టు స్వాధీనం చేసుకున్నారు.బంగ్లాదేశీయులకు అక్రమంగా బర్త్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్న వ్యవహారంలో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బంగ్లా రాజధాని ఢాకాకు చెందిన ప్రధాన నిందితుడు మహ్మద్ హసిబుల్ నాలుగేళ్ల క్రితం భారత్లోకి వచ్చాడు. ఏజెంట్లకు రూ.25 వేలిచ్చి అక్రమంగా పశ్చిమ బెంగాల్లోకి ప్రవేశించాడు. కోల్కతాలోని సౌత్రాలో జోవన్ చౌదరి పేరుతో నకిలీ ఆధార్ కార్డు సేకరించాడు. అక్కడే కరాటే శిక్షకుడిగా పని చేస్తూ నెలకు రూ.20 వేల సంపాదనతో జీవనం సాగించాడు. 2023 డిసెంబర్?లో ఫేస్బుక్లో ఛాటింగ్ ద్వారా హైదరాబాద్ మలక్పేట్కు చెందిన జయా చౌదరితో పరిచయం పెంచుకున్నాడు. తాను కోల్కతా పౌరుడినంటూ మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకున్నాడు. మలక్పేటకు మకాం మార్చి ఆన్లైన్ వస్త్ర వ్యాపారం, ఫుడ్ డెలివరీ బాయ్గా మహ్మద్ హసిబుల్ అవతారమెత్తాడు.
అసలైన ఆధార్ కార్డు పొందేందుకు 8 నెలల క్రితం తనకు జనన ధ్రువపత్రం ఇప్పించాలంటూ మలక్పేట్లోని పాన్ దుకాణ యజమాని మహ్మద్ ముఖీద్ను మహ్మద్ హసిబుల్ కోరాడు. అతడు కోల్కతా నుంచే వచ్చాడని భావించిన పాన్షాప్ యజమాని, చాదర్ ఘాట్లోని డీటీపీ ఆపరేటర్ సాయికిరణ్ను పరిచయం చేశాడు. అతడు చంచల్గూడలోని రజనీకాంత్ను సంప్రదించమని సూచించాడు. రజనీకాంత్ ద్వారా నార్సింగి మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ ఉద్యోగి సుధీర్కుమార్ను మహ్మద్ హసిబుల్ కలిశాడు. రూ.15 వేలు కమీషన్ ఇచ్చి జోవన్ చౌదరి పేరుతో జనన ధ్రువపత్రం సేకరించాడు. వాటి ఆధారంగా ఓటరు గుర్తింపు కార్డు సైతం సంపాదించాడు. రెండు గుర్తింపు కార్డులతో అసలు ఆధార్ కార్డు పొందేందుకు మహ్మద్ హసిబుల్ సిద్ధమయ్యాడు.ఇదే సమయంలో 3 నెలల క్రితం బంగ్లాదేశ్ నుంచి కోల్కతా చేరి టూరిస్ట్ గైడ్గా పని చేస్తున్న రోహన్షాతో మహ్మద్ హసిబుల్కు పరిచయం ఏర్పడింది. తన భార్య గర్భంతో ఉందని సహకరించాలని కోరటంతో రోహన్ షాను హైదరాబాద్ రప్పించిన హసిబుల్ తన ఇంట్లో వసతి కల్పించాడు. అతడికి నకిలీ ఆధార్ కార్డు ఇప్పించాడు. హసన్, రోహన్ షా భారత పౌరులుగా చెలామణి అయ్యేందుకు పాస్పోర్ట్స్ పొందాలని నిర్ణయించుకొని నకిలీ ఆధార్లతో దరఖాస్తు చేసుకున్నారు. పోలీసుల పరిశీలనలో అవి నకిలీవిగా తేలటంతో మధ్య మండలం టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఖలీల్ పాషా బృందం రంగంలోకి దిగి తీగలాగటంతో డొంక కదిలింది.మఫ్టీలో వెళ్లిన పోలీసులు : బంగ్లాదేశీయుడి నుంచి రాబట్టిన సమాచారంతో పాన్ దుకాణదారుడిని పోలీసులు ప్రశ్నించటంతో మిగిలిన వారి ప్రమేయం వెలుగు చూసింది. నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయానికి మఫ్టీలో వెళ్లిన పోలీసులు, తమకు జనన ధ్రువపత్రం కావాలని సుధీర్ని కోరటంతో అంగీకరించాడు. దీంతో ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి తదుపరి దర్యాప్తు కోసం మలక్పేట్ పోలీసులకు అప్పగించారు. నిందితుల నుంచి 7 ఫోన్లు, ల్యాప్టాప్, జోవన్ చౌదరి పేరిట ఉన్న నకిలీ ఆధార్, ఓటరు గుర్తింపుకార్డులు, జనన ధ్రువపత్రం, బంగ్లా పాస్పోర్టు స్వాధీనం చేసుకున్నారు.

# అనుమతి మూడు ఫ్లోర్లకు



## -కట్టింది అరు ఫ్లోర్లు..

**-అక్రమ నిర్మాణం కూల్చివేత**

**టీ మీడియా, ఏప్రిల్ 24 , బంజారాహిల్స్:**
హైదరాబాద్లోని బంజారాహిల్స్లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని జీహెచ్ఎంసీ టౌన్ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. 200 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని, ఏకంగా ఆరంతస్తులు నిర్మించినట్లు గుర్తించిన అధికారులు ఈ మేరకు చర్యలకు ఉపక్రమించారు.వివరాల్లోకి వెళ్తే.. జీహెచ్ఎంసీ సర్కిల్ 18 పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 11లో సర్వీ హెూటల్కు సమీపంలో దీపక్ కుమార్ గుప్తా అనే వ్యాపారి 200 గజాల స్థలంలో ఏడాది క్రితం ఓ భవన నిర్మాణాన్ని చేపట్టాడు. జీహెచ్ఎంసీ నుంచి సిల్ట్ ప్లస్ 2 ఫ్లోర్లకు అనుమతి తీసుకున్న దీపక్ కుమార్ ఏకంగా ఆరంతస్తులు నిర్మించాడు. ఇది గమనించిన స్థానికులు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీంతో దీపక్కుమార్కు జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ దీపక్కుమార్ స్పందించలేదు. తనకు అధికార పార్టీలోని ప్రజాప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తన జోలికివస్తే ఇబ్బందులు తప్పవని హెచ్చరించాడు.ఈ క్రమంలో స్థానికులు ఏకంగా జీహెచ్ఎసం కమిషనర్కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జీహెచ్ఎంసీ కమిషనర్ వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేసి, అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని నెల రోజుల క్రితం డీఎంసీ స్పీకర్ ప్రశాంతి స్పీకింగ్ ఆర్డర్ జారీ చేశారు. అయినప్పటికీ దీపక్ కుమార్ పట్టించుకోకపోవడంతో టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అక్రమంగా నిర్మించిన అదనపు అంతస్తులను పాక్షికంగా కూల్చివేశారు.



# ధరణికంటే భూభారతే సులభతరం

## -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్


**టీ మీడియా, ఏప్రిల్ 24 ,నర్వ**
:ధరణి పోర్టల్ కంటే భూభారతి సులభతరం అని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సదస్సు కు భూభారతి చట్టాలపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ . మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఉన్న ధరణి పోర్టల్ కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతి పోర్టల్ లోని చట్టాలు తదితర అంశాలు సులభతరంగా ఉన్నాయని పేర్కొన్నారు. భూభారతిలోని కీలక అంశాలు ఈ విధంగా ఉన్నాయి ధరని పోర్టల్ కొత్త భూమి హక్కుల రికార్డు భూభారతి అన్నారు. హక్కుల రికార్డులో తప్పుల సవరణకు అవకాశం కలిగించే విధంగా భూభారతి లో ఉన్నాయి.. భూభారతిలో ముటేషన్ రిజిస్ట్రేషన్ కంటే ముందు భూముల సర్వే మ్యాపు వేయడానికి అవకాశం ఉంది. పెండింగ్ సాదా బైనామా పరిష్కారానికి తదితర అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూధాన్. అసైన్డ్. ఎండోమెంట్ . వర్ఫ్ భూములను పట్టాలు పొందుతే రద్దుచేసి అధికారం భూభారతి కల్పించింది అన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ కోసం జిల్లా కలెక్టర్కు అప్పీలు చేసి సరిదిద్దుకునే అవకాశం తాసిల్దారులకు ఉందని ఆమె తెలిపారు. వచ్చేనెల మొత్తం గ్రామాల్లో రెవెన్యూ అధికారులు సదస్సులు నిర్వహించి. ఆ గ్రామాల్లోని భూ పెండింగ్ లో ఉన్న భూముల సమస్యలను పరిష్కరించే దిశలో ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తహసిల్దారు మల్లారెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు. వ్యవసాయ అధికారి అఖిలారెడ్డి. ఆ శాఖల అధికారులు ఆ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

**టీ మీడియా, ఏప్రిల్ 24, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## ఎమ్మెల్యే కి ఆహ్వానాలు, వినతులు

**టీ మీడియా, ఏప్రిల్ 24, మేడ్చల్:**
గురువారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు , , ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో ప్రతీ ఒక్కరికి అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తానన్నారు.

## ఆరోగ్య భద్రత నిచ్చేది ముఖ్యమంత్రి సహాయనిధి



**టీ మీడియా, ఏప్రిల్ 24, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ ప్రాంతానికి చెందిన ఆర్. సత్యజిత్ రౌత్ తండ్రి జయదేవ్ రౌత్ (18), కుత్బుల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన షరఫ్ శశిరేఖ భర్త నాగభూషణం (50) ల ఆరోగ్య పరిస్థితి బాగాలేక వైద్య సహాయార్థం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారిని ఆశ్రయించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్. సత్యజిత్ రౌత్ కు 1.50 లక్షల రూపాయలు మంజూరు కాగా, షరఫ్ శశిరేఖకు 1.15 లక్షల రూపాయలు మంజూరవగా చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ల చెందిన ప్రజాప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు బాధిత లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కె.ఎం.గౌరిష్, సురేష్ రెడ్డి, జగన్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్ , సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, గుమ్మడి మధుసూదన్ రాజు, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య, ఇస్మాయిల్, వెంకటేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
కడుకుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవర్ధన్ కూతురు పుట్టుచీర కార్యక్రమానికి హాజరైన నేషనల్ హెడ్ ఏఐపిసి హెల్త్ కేర్ ప్రొఫెషనల్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఆ చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, కృష్ణ కుమార్ రెడ్డి, డీలర్ రాములు, చిలక శంకరయ్య, పరశురాములు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు కూతురు పుట్టుచీర కార్యక్రమానికి వారితో పాటు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ ఆ చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన యాదవ్, నాగార్జున, చరణ్, శ్రీరంగాపురం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, సింగిల్ విండ్ డైరెక్టర్ శ్రీను, కంబలాపూర్ మాజీ ఎంపీటీసీ ఎల్ల స్వామి, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, టౌన్ ఎస్సీ సెల్ శ్రీను, తిరుపతయ్య, తోట రవి, ల్యాబ్ సురేష్, రాజు, జానంపేట ఇమ్రాన్, లక్ష్మణ్ సాగర్, చింతల కృష్ణయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దీవిని సందర్శించడం మరిచిపోలేని అనుభవం

**-డా. జిల్లెల చిన్నా రెడ్డి**



**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
జపాన్‌లోని ప్రకృతి సౌందర్యం సాంస్కృతిక వారసత్వంతో నిండిన మణికట్టు మియాజిమా దీవిని సందర్శించే అద్భుతమైన అవకాశం పొందాను అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నా రెడ్డి అన్నారు. ఈ దీవిలో ప్రసిద్ధి గాంచిన ఇట్సుకుషిమా దేవాలయం ఉంది, దాని తేలియాడుతున్న తోరీఇ గేట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. అలాగే ఇక్కడ స్వేచ్ఛగా సంచరించే మృదులైన జింకలు కనిపిస్తాయి. ఇవి మనుషులూ, ప్రకృతీ మధ్య సామరస్యతను ప్రతిబింబిస్తాయి. ఈ యాత్రలో నాకు గుర్తుండిపోయే అంశాలలో ఒకటి ఈ జింకలతో కలసి గడిపిన సమయం. ఇవి ఎంతో శాంతంగా, సహజంగా మన మధ్య సంచరిస్తూ, ఈ పవిత్ర స్థలానికి ప్రత్యేకమైన శాంతియుత వాతావరణాన్ని అందించాయి. పచ్చటి కొండలు, చారిత్రక దేవాలయాల నడుమ ఈ జింకల సంచారం ఎంతో హృద్యంగా అనిపించింది. మియాజిమా కేవలం ఒక అందమైన ప్రయాణ గమ్యం మాత్రమే కాదు ఇది మన ప్రకృతి, సాంస్కృతిక సంపదలను ఎలా రక్షించాలో మనకు గుర్తు చేస్తుంది. ప్రకృతిపట్ల జపాన్ ప్రజల గాఢమైన గౌరవాన్ని ఇది ప్రతిఫలిస్తుంది.



## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రజిత

**-అభినందించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపురం మండల కేంద్రంలో కుమ్మరి తిరుపతయ్య బిడ్డ రజిత ఇంటర్మీడియట్ ఫలితాల్లో 800 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొపెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి గురువారం రోజు కాంగ్రెస్ కార్యకర్త తిరుపతయ్య స్వగృహానికి వెళ్లి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రజితను శాలువాతో సన్మానించి భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి, ఉద్యోగం సాధించాలని వారు దీవించారు. పై చదువులకు ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. యువత ఉన్నత విద్యలను అభ్యశించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు గ్రామస్తులు జిల్లెల ఆదిత్య రెడ్డికి ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ , ఏఐపిసి జిల్లా ఉపాధ్యక్షులు నాగర్జున, వనపర్తి మండల్ ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి, మండల సోషల్ మీడియా సొప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వనపర్తికే గర్వకారణం


**ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్**



**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
హైదరాబాద్ లోని కార్పొరేట్ కాలేజీలు వద్దనీ - వనపర్తి లో గవర్నమెంట్ కాలేజీలు, ఇతర ప్రవేట్ కాలేజీలు ముద్దనీ.
వనపర్తి లో గవర్నమెంట్ కాలేజీల తో పాటు అత్యుత్తమ విద్యను అందించే ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి కనుక హైదరాబాద్ లోని కార్పొరేట్ కాలేజీలు వద్దనీ ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాలలో భాగంగా ఈ వారం విద్యా వారోత్సవాలు చేస్తూ, వనపర్తి గవర్నమెంట్, ప్రైవేట్ కాలేజీలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు వనపర్తికి గర్వకారణం అయినారనీ . వారిని సన్మానించడం మన బాధ్యతనీ, గవర్నమెంట్ మరియు విజ్ఞాన్, సి.వి రామన్ జూనియర్ కాలేజీలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే స్కూళ్లకు కాలేజీలకు లక్షలు లక్షలు పెట్టి హైదరాబాదులో కార్పొరేట్ కాలేజ్ లలో డబ్బులు తగులేసుకుంటున్న తల్లిదండ్రులకు మనవి. అవే డబ్బులు మిగిల్చుకొని ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలకు పెట్టవచ్చని ఉన్నతమైన చదువులు చదువుకుంటారని ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివి రామన్ విజ్ఞాన్, గవర్నమెంట్ కాలేజీల అధ్యాపకులు, మేనేజ్మెంట్, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల నిరసన

**టీ మీడియా,ఏప్రిల్ 23,గోదావరిఖని :**
లింగాపూర్ లో ఉపాధి హామీ కూలీలు సమావేశం అయి నిరసన తెలిపారు.
రామగుండం కార్పొరేషన్ లో విలీన ప్రక్రియ నేపథ్యంలో జీవో విడుదల చేసిన సందర్భంగా ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని ఆర్డర్ చేయడంతో గురువారం ఉదయం పని కోసం వెళ్లిన కూలీలు సామాజిక సేవకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో అక్కడే నిరసనకు దిగారు. కూలీలంతా ఏకమై ప్రభుత్వం మీద ఆందోళన వ్యక్తం చేశారు. మమ్మల్ని నమ్మించి మోసం చేశారని అభివృద్ధి పేరుతో గ్రామాన్ని గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో హామీ ఇచ్చి మాట తప్పారని వారంతా తీవ్ర భావద్వేగానికి లోనయ్యారు. నిమ్మరాజుల రవి మాట్లాడుతూ... గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయడం వల్ల ఉపాధి పోవడంతో పాటు ఇంటి పన్నులు కరెంటు బిల్లులు అధికంగా చెల్లించవలసి వస్తుందని ఇంటి నిర్మాణ పరిమిషన్ల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలంటే దూర భారం మరియు వ్యయ ప్రయాసలకు గురి అయితామని ఇప్పటికే సింగరేణికి రైతులు దాదాపు 980 ఎకరాలు పంట భూములను అప్పజెప్పడంతో వ్యవసాయ ఉత్పత్తి కోల్పోయామని ఇప్పటికీ వ్యవసాయ కూలీ పనుల కోసం ఇతర గ్రామాలకు ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని అధిక శాతం ప్రజలు నిరుపేద కుటుంబాలకు చెందినవారు. ఈ గ్రామంలో ఉన్నారని కనీసం ఎలాంటి ప్రజా భిప్రాయ సేకరణ చేయకుండా విలీనం చేయడం అన్యాయమని వారన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. దయచేసి ఇప్పటికైనా విలీన ప్రక్రియను ఆపి జీవోను వెనక్కి తీసుకోవాలని తిరిగి గ్రామపంచాయతీగా కొనసాగించాలని వారందరూ ఎమ్మెల్యే ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# ఉగ్రదాడి ఘటన కలచి వేసింది

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**టీ మీడియా, ఏప్రిల్ 24 , విశాఖ:**
పహల్గామ్‌లో ఉగ్రదాడి ఘటన తీవ్రంగా కలచి వేసిందని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఉగ్రవాదుల తూటాలకు దేశమంతా కన్నీళ్లు పెడుతుందన్నారు. విశాఖలో రిటైర్డ్ ఎంప్లాయి, కావలిలో యువకుడు చనిపోవడం బాధాకరమంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పవన్%ా% పహల్గామ్ మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. జాతీయ సమైక్యతను పెంపొందించేలా.. అన్ని పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలుండాలని చెప్పారు. 13వేల 326 పంచాయతీల్లో జాతీయ సమగ్రతా ప్రాంగణాలు, స్థూపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**ఉపాధి హామీ పనిచేసే వారిని కూలీలు అనొద్దు..**
ఉపాధి హామీ పనులు చేసే వారిని కూలీలు అనొద్దని పవన్ కల్యాణ్ సూచించారు. నరేగా (ఉపాధి హామీ) శ్రామికులు, లేదా గ్రామీణ వికాస శ్రామికులు అనాలని సూచించారు. కూలీ అనేది బ్రిటిషర్స్ నుంచి వచ్చిందని.. గ్రామాభివృద్ధికి పాటు పడేవారు కూలీలు కాదన్నారు పవన్. గ్రామాల్లో అభివృద్ధితోపాటు అవినీతిపైనా దృష్టి పెట్టాలని, గత ప్రభుత్వ హయాంలో.. గ్రామాల్లో అన్యాక్రాంతమైన భూముల లెక్కలు తేల్చాలన్నారు పవన్. పంచాయతీరాజ్ శాఖను ఇష్టంగా తీసుకున్నానని.. గ్రామాలు స్వయం ప్రతిపత్తి సంస్థలుగా ఎదగాలని ఆకాక్షించారు.. పల్లెల్లో ఉండటమంటే ఇష్టం.. కానీ కుదరలేదంటూ పేర్కొన్నారు. అధికారులు కృషితో గ్రామాల్లో వేగవంతమైన అభివృద్ధి సాగుతోందని.. గతంలో చాలా తండాల్లో పర్యటించా.. అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇదిలాఉంటే.. పవన్ కల్యాణ్.. ఈ రోజు మధ్యాహ్నం నెల్లూరు జిల్లా కావలికి వెళ్లనున్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన మధుసూదన్ రావు భౌతిక కాయానికి డిప్యూటీ సీఎం పవన్ నివాళులర్పించనున్నారు.





## పాకిస్థాన్-భారత్ పరస్పర ఆంక్షలు

**- వీసాలను రద్దు చేసిన ఇరు దేశాలు**

**టి మీడియా, ఏప్రిల్ 24, ఢిల్లీ :**
పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత్ – పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఉగ్రదాడికి కారణంగా అన్ని వేళ్లు పాక్ వైపే చూపిస్తున్న నేపథ్యంలో ఆ దేశంపై భారత్ ఆంక్షల పరంపరను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో పాక్ దేశస్థులకు వీసాలను నిలిపివేసినట్లు మోదీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే పాకిస్థాన్ కూడా భారతీయులకు సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అంతేకాదు, భారత దౌత్యవేత్తలు, వాణిజ్యంపై కూడా దాయాది దేశం ఆంక్షలు విధించింది. వివరాల్లోకి వెళ్తే, కేంద్ర భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్)లో తీసుకున్న ఒక్కో నిర్ణయాన్ని అమలు చేస్తూ వస్తున్న సెంట్రల్ సర్కార్, తాజాగా మరో కీలక ప్రకటన విడుదల చేసింది. పహల్గాం ఉగ్రవాద దాడి నేపథ్యంలో తక్షణమే పాకిస్థాన్? జాతీయులకు వీసా సేవలను నిలిపివస్తున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 27 నుంచి అమల్లోకి వచ్చే వీసాలను రద్దు చేసినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. దీంతో పాకిస్థాన్ పౌరులు దేశం విడిచి వెళ్లాలని ప్రకటనలో పేర్కొంది. అలాగే వైద్య వీసాలకు మాత్రం 29వరకు అవకాశం ఇచ్చినట్లు కేంద్రం చెప్పింది. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత సీసీఎస్?లో తీసుకున్న నిర్ణయాల కొనసాగింపుగా, భారత ప్రభుత్వం పాకిస్థాన్ జాతీయులకు వీసా సేవలను తక్షణమే నిలిపివేయాలని నిర్ణయించింది. పాక్ జాతీయులకు భారత్ జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దు అవుతాయి. అయితే వైద్య వీసాలు మాత్రం 2025 ఏప్రిల్ 29 వరకు చెల్లుబాటు అవుతాయి' – విదేశాంగ మంత్రిత్వ శాఖ

**భారత్‌కు తిరిగి రండి**
అలాగే, వివిధ పనుల నిమిత్తం పాకిస్థాన్?కు వెళ్లిన భారతీయులకు కూడా విదేశాంగ శాఖ కీలక సూచనలు చేసింది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో పాక్ నుంచి భారత్?కు వెంటనే తిరిగి రావాలని పేర్కొంది. భారత పౌరులు పాక్?లో ప్రయాణించకుండా ఉండాలని సూచించింది.

**భారత్?పై పాకిస్థాన్? ఆంక్షలు**
మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న నిర్ణయాలపై పాక్ తీవ్రంగా స్పందించింది. ఇస్లామాబాద్‌లో జాతీయ భద్రతా కమిటీ సమావేశం నిర్వహించిన ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వాఘా సరిహద్దును మూసివేయాలని, సిక్కు యాత్రికులను మినహాయించి భారతీయులకు సార్క్ వీసాలను నిలిపివేయాలని పాక్ నిర్ణయించింది. ఇస్లామాబాద్‌లో భారత దౌత్యవేత్తల సంఖ్యను 30కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. భారత్ హైకమిషన్‌లోని మిలటరీ అడ్వైజర్లను ఏప్రిల్ 30 లోగా వెళ్లిపోవాలని పాకిస్థాన్ ఆదేశించింది. మూడో దేశం ద్వారా జరిపే వ్యాపారం సహా భారత్‌తో అన్ని రకాల వాణిజ్యాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు పాక్ ప్రకటించింది. భారత్‌కు చెందిన విమానాలు పాక్ గగనతలంలోకి రాకుండా నిషేధం విధించింది. సింధూ జలాల ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఉద్దేశించిన నీటిని మళ్లించడం లేదా నిలిపివేతకు చేసే ఏ ప్రయత్నాన్నైనా యాక్ట్ ఆఫ్ వార్‌గా పరిగణిస్తామని పాక్ పేర్కొంది. పాక్ సార్వభౌమత్వానికి, భద్రతకు ముప్పు వాటిల్లితే గట్టిగా స్పందిస్తామని సమావేశం తర్వాత పాకిస్థాన్ ప్రకటించింది. షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఈ భేటీలో పాక్ సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు, మంత్రులు, భద్రతా కమిటీ సభ్యులు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు.
కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారు. కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు. కిరణం దుకాణ దారులతో, చిరు వ్యాపారులతో మాట్లాడారు.
నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తత

విషయానికి వస్తే, భారతదేశం పాకిస్తాన్ కంటే చాలా రెట్లు ముందుంది. భారతదేశ సైనిక మౌలిక సదుపాయాలు చాలా పెద్దవి మాత్రమే కాదు, నిరంతరం స్వావలంబన, హైటెక్ అప్‌గ్రేడ్‌ల వైపు కదులుతున్నాయి. భారతదేశ పారామిలిటరీ దళాలు, ఉపగ్రహ నెట్‌వర్క్‌లు, డ్రోన్ టెక్నాలజీ, బహుళ-డొమైన్ యుద్ధ వ్యూహం దీనిని ప్రపంచ సైనిక పటంలో ముందంజలో ఉంచాయి. పాకిస్తాన్ దాని పరిమిత వనరులు, సహాయ-ఆధారిత సైనిక విధానం కారణంగా నెమ్మదిగా వెనుకబడిపోతోంది. భారతదేశం రక్షణ ఉత్పత్తి, సైబర్ యుద్ధం, అంతరిక్ష ఆధారిత సైనిక వ్యవస్థలలో నిరంతరం పెట్టుబడులు పెడుతోంది.

### విద్యుత్ కనెక్షన్ కోసం లంచం

రూ.10 వేలు అందించే క్రమంలో ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఏఈ కొండన్న ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు ఏసీబీ అధికారులు. గతేడాది మే 31వ తేదీన ఇదే జిల్లాలో ఏసీబీ అధికారులు ముగ్గురు విద్యుత్ శాఖ అధికారులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఘటన అనంతరం కార్యాలయంలో లంచాలకు వ్యతిరేకంగా వాల్ స్టిక్కర్స్ అంటించి వెళ్ళారు. ఏడాది తిరగకముందే మరో విద్యుత్ శాఖ అధికారి ఏసీబీకి చిక్కడం తీవ్ర కలకలం రేపుతోంది.

# ప్రధాని మోదీ హెచ్చరిక

**ఉగ్రవాదులను మట్టిలో కలిపే సమయం**



**టి మీడియా, ఏప్రిల్ 24, ఢిల్లీ :**
పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ ముష్కరులకు ఊహించని రీతిలో శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని, వారిని మట్టిలో కలిపి సమయం ఆసన్నమైందన్నారు. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదని, భారత్ ఆత్మపై జరిగిన దాడిగా అభివర్ణించారు. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, వెంటాడి భారత్ హతమారుస్తుందని స్పష్టం చేశారు.

**మృతులకు ప్రధాని నివాళులు**
ఈ మేరకు గురువారం బిహార్ మధుబనిలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న మోదీ, పహల్గాం ఉగ్రదాడిపై తొలిసారి మాట్లాడారు. ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు.

**ఉగ్రమూకల వెన్నెముకను విరిచేస్తారు**
కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని మోదీ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని, ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని మోదీ హెచ్చరించారు.

**ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరు!**
అదే సమయంలో భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు జరిపిన దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు ముష్కరులు.



## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**- వరంగల్‌లో 14 మంది లొంగుబాటు**

**టి మీడియా, ఏప్రిల్ 24 , వరంగల్? :**
వరంగల్? జిల్లాలో 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 13 మంది లొంగిపోగా, వారిలో ఆరుగురు మహిళలు ఉన్నారు. వారందరిని మీడియా ముందుకు తీసుకువచ్చిన ఐజీ, ఒక్కో మావోయిస్టుకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరంగల్? జిల్లాలో గత 2 నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నామని ఐజీ చంద్రశేఖర్? రెడ్డి వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 250 మంది సరెండర్? అయ్యారని, నేడు తాజాగా మరో 14 మంది లొంగిపోయారని తెలిపారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు వివరించారు. లొంగిపోయిన వారందరికీ తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశామన్నారు. ఈ క్రమంలోనే హింసను వదిలి మావోయిస్టులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీసుల ఎదుటు లొంగిపోయిన వారిని అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. జన జీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న ఆయన, మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే తమ ఉద్దేశం అని స్పష్టం చేశారు. హింసను వదిలి మావోయిస్టులు ముందుకు రావాలి. పోలీసుల ఎదుటు లొంగిపోయిన వారిని అన్ని విధాలా ఆదుకుంటాం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 250 మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారికి రూ.25 వేల రివార్డు ఇస్తాం. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలి.

**వరుసగా లొంగుబాట్లు**
గత 2 నెలల కాలంలో మావోయిస్టులకు భారీ ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి. మార్చి నెలలో 64 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోగా, ఏప్రిల్? 5న ఏకంగా 86 మంది లొంగిపోయారు. వారంతా మల్టీ జోన్-1 ఐజీ పి.చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్? క్వార్టర్?లో లొంగిపోయారు. 2 నెలల వ్యవధిలో 3 సార్లు భారీ సంఖ్యలో సరెండర్లు జరిగాయని ఐజీ తెలిపారు

### మోదీ సభకు భారీ ఏర్పాట్లు

మంది ఉంటారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఒక వేదిక ఉంటుంది. అమరావతి చరిత్ర, సాంస్కృతిక ప్రాధాన్యం, నిర్మాణ ప్రణాళిక, భవిష్యత్ కార్యాచరణ, భూసమీకరణ విధానం వంటి అంశాల్ని ప్రధానికి వివరించేందుకు ప్రధాన వేదికకు వెనకవైపు అమరావతి పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నారు.

**ఆరుగురు మంత్రులతో నిర్వహణ కమిటీ**
సభకు చేరుకునేందుకు 8 మార్గాలు: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇటు విజయవాడ, అటు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, సత్తెనపల్లి మీదుగా ప్రధాని సభకు చేరుకునేందుకు 8 మార్గాలను గుర్తించారు. మొత్తం 9 పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ప్రముఖులు ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి, రాజధానిలోని సీడ్‌యాక్సెస్ రోడ్డు, ఎన్10 రహదారుల మీదుగా వేదిక వద్దకు చేరుకుంటారు. హైదరాబాద్, ఏలూరు, విజయవాడ నుంచి వచ్చేవారు జాతీయ రహదారి బైపాస్ బ్రిడ్జి మీదుగా రాజధానిలోకి ప్రవేశించి ఇ8, ఎన్8 రహదారుల ద్వారా వద్దకు చేరతారు. విజయవాడ నుంచి కనకదుర్గ వారధి, తాడేపల్లి మీదుగా వచ్చేవారు భారతమాత విగ్రహం, ఉండవల్లి సెంటర్, కృష్ణాయపాలెం మీదుగా ఈ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, ఎర్రబాలెం, కృష్ణాయపాలెం మీదుగా వచ్చేవారు ఇ8, ఎన్9 రహదారుల్లోకి ప్రవేశించి వేదిక వద్దకు చేరతారు. కాజా టోల్‌ప్లాజా సమీపంలోని మురుగన్ హోటల్ వద్ద ఎన్‌హెచ్-16 సర్వీసు రోడ్డులోంచి, ఎన్‌హెచ్ బైపాస్ జంక్షన్, నిడమర్రు, కురగల్లు మీదుగా ఎన్9 రహదారిలోకి ప్రవేశిస్తారు. గుంటూరు అమరావతి రోడ్డు, ఐఆర్ఆర్ జంక్షన్, గోరంట్ల, లామ్-తాడికొండ క్రాస్‌రోడ్లు, పెదపరిమి మీదుగా వచ్చేవారు ఇ6, ఎన్11, ఇ8, ఎన్10 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు. నరసరావుపేట, సత్తెనపల్లి, అమరావతి, గుంటూరు, పెదమద్దూరు, వైకుంఠపురం, హరిశ్చంద్రపురం, దొండపాడు మీదుగా వచ్చేవారు ఇ3, ఎన్11, ఇ8 రహదారుల ద్వారా వేదిక వద్దకు చేరతారు.